# పథకాలను మెచ్చే అన్ని వర్గాల మద్దతు

- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన గొర్రెల కాపరులు
- గౌడ సంఘం నాయకుల మద్దతు

ధర్మారం, నవంబర్ 26: సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో సబ్బండ వర్గాలు ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు తెలుపుతున్నారని ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ధర్మారం మండలం దొంగతుర్తికి చెందిన గొర్రె కాపరుల సంఘం


మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దొంగతుర్తి గ్రామ గొర్రె కాపరులు

సభ్యులతో పాటు గ్రామ గొర్రెల కాపరులు తమ్మడవేని శంకరయ్య, వేల్పుల గంగయ్య, పొలాగని ఐలయ్య, దాడి ఐలయ్య, కాల్వ కుమార్, వేల్పుల శ్రీను, వేల్పుల సదయ్య, వేల్పుల మొండయ్య, కాల్వ చంద్రయ్య, తమ్మడవేని కొమురయ్య, వేల్పుల శ్రీను, తమ్మడవేని కుమార్, దాడి శంకరయ్య, వేల్పుల సది, వేల్పుల రాజయ్య, వేల్పుల కొమురయ్య, ధర్మపురిలోని పార్టీ కార్యాలయంలో మంత్రి ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తామంతా ఈ ఎన్నికల్లో కారుకు ఓటేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి ఈశ్వర్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. స్వరాష్ట్రంలోనే గొల్లకుర్మలు ఆర్థికాభివృద్ధి సాధించారని చెప్పారు. బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చిన వారిని మంత్రి అభినందించారు. గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తామని ఈశ్వర్ వారికి అభయం ఇచ్చారు. దొంగతుర్తి ఎంపీటీసీ దాడి సదయ్య, మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల ఎల్లయ్య, స్థానిక యాదవ సంఘం అధ్యక్షులు తమ్మడవేని రాజయ్య, గొర్రె కాపరుల సంఘం అధ్యక్షుడు వేల్పుల జోగయ్య, వేల్పుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కొప్పులకు గౌడ సంఘం మద్దతు

ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతు ఇవ్వాలని ధర్మారం మండల గౌడ సంఘం నాయకులు నిర్ణయించారు. ఆదివారం ఖిలావనపర్తి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మండపంలో సంఘం నాయకులు సమావేశమయ్యారు. గౌడన్నల అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలువాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మూల మల్లేశం, మండలాధ్యక్షుడు పాకాల రాజయ్య, కొత్తూరు సర్పంచ్ తాళ్ల మల్లేశం, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి రమేశ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణ, నాయకులు దొనికెని తిరుపతి, నాగుల రాజేశం, నాడెం శ్రీనివాస్, గుర్రం తిరుపతి, తీగెల రాజేశం, బాలసాని తిరుపతి, బాలసాని లింగయ్య, కన్న భూమయ్య, గాజుల చంద్రయ్య, నేరెళ్ల ప్రసాద్, కోయెడ రవీందర్, అనుపురం లింగయ్య, పంజాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఈశ్వర్‌కు మద్దతు తెలపడానికి ఖిలావనపర్తిలో సమావేశమైన గౌడ సంఘు నాయకులు

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194


గౌడ సంఘం సభ్యులకు గులాబీ కండువా కప్పుతున్న రవీందర్‌సింగ్

# పదేండ్ల పాలనను చూసి బీఆర్ఎస్‌ను ఆదరించాలి

- సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్

జూలపల్లి, నవంబర్ 26: పదేండ్ల పాలన చూసిన ప్రజలు మూడోసారి బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని సివిల్ సప్లయ్స్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్ విజ్ఞప్తి చేశారు. మండలకేంద్రంలోని గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ రఘువీర్ సింగ్ వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం తెలుకుంటకు చెందిన గౌడ సంఘం సభ్యులు దాదాపు 70 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ భారీ నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారని, రైతు బతుకుల్లో వెలుగు నింపడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా విన్నూత్న రితీలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 50 ఏండ్లు దాటిన గీత కార్మికులకు ఆసరా పింఛన్లు ఇస్తూ, చెట్టు పన్ను రద్దు చేశారన్నారు. ప్రమాదవశాత్తు గీతకార్మికుడు చనిపోతే రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇక్కడ నాయకులు మడ్డి శ్రీనివాస్, మేర శ్రీనివాస్, అంకూస్, పొలవేని సతీశ్ పాల్గొన్నారు.




# ప్రజలే నా బలం .. బలగం

- మీ బిడ్డగా ఆశీర్వదించండి.. సేవకుడిలా పని చేస్తా
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- శ్రీధర్‌బాబు ఏనాడు ప్రజలను పట్టించుకోలేదు
- వారెంటీ లేని కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మద్దు
- మహదేవపూర్ మండలంలో ఎన్నికల ప్రచారం


మాట్లాడుతున్న మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మహదేవపూర్,నవంబర్ 26 : ప్రజలే నాబలం.. బలగం, మీ బిడ్డగా ఆశీర్వదించండి.. సేవకుడిలా పని చేస్తా.' అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఉద్ఘాటించారు. ఆదివారం మండలంలోని అంబట్‌పల్లి, సూరారం, మహదేవపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 40 ఏండ్లు మంథనిలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు కుటుంబం ప్రజలను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికొదిలి ఎన్నికలు రాగానే ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. వారెంటీలేని ఆ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ,కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు, కాటారం ఏఎంసీ చైర్ పర్సన్ పెండ్యాల మమతా మనోహర్, సర్పంచ్ శ్రీపతిబాపు, ఓడేటి పద్మారవీందర్ రెడ్డి, నాగుల లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్ పాల్గొన్నారు.

# పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్రసాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకుడు అజయ్ వీ నాయక్

పెద్దపల్లి, నవంబర్ 26: జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకుడు అజయ్ వీ నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రాష్ట్ర సాధారణ ప్రత్యేక ఎన్నికల పరిశీలకుడు అజయ్ వి. నాయక్ రాష్ట్ర పోలీస్ ప్రత్యేక ఎన్నికల పరిశీలకుడు దీపక్ మిశ్రా, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి, ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రానా, సీఎన్. శ్రీధర, పోలీస్ పరిశీలకుడు కే కిషోర్, వ్యవపరిశీలకుడు ఆశిష్ యాదవ్, సునీల్ శ్రీవాత్సవ్‌తో కలిసి ఆయన జిల్లా అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేస్తున్న ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకుడు అజయ్ వీ నాయక్ మాట్లాడారు. ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పు అందే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పోలింగ్ రోజు సకాలంలో నివేదికలు అందించాలని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించాలని అధికారులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడా ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా, హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు. సమావేశంలో డీసీపీ ఎం.చేతన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం ఆర్వో జే అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, పెద్దపల్లి, మంథని ఆర్వోలు మధుమోహన్, వీ హనుమా నాయక్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ₹కోటీ 89లక్షల నగదు జప్తు

జిల్లా వ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో ఇప్పటి వరకు ₹1, 89, 61, 360 జప్తు చేయగా, ₹1, 23, 72, 360 నగదు విడుదల చేయగా, సరైన ఆధారాలు సమర్పించిన నగదు ₹65, 89,000ను విడుదల చేయలేదని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడూ పరిష్కరిస్తున్నామని, సీ–విజిల్ యాప్ ద్వారా 196 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 1590 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని వెల్లడించారు.